# సీఎం సభను విజయవంతం చేయాలి

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 28 : వచ్చే సాధారణ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ నవంబర్ 5వ తేదీన ఖమ్మం నగరంలో సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని, కనీవినీ ఎరుగని రీతిలో జన సమీకరణ చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నగరంలోని తెలంగాణభవన్‌లో కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సభకు లక్ష మందికి తగ్గకుండా ప్రజలను తరలించాలన్నారు. జిల్లాకేంద్రంలో జరుగుతున్న సభ కనుక మిగతా నియోజకర్గాలపై ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని సూచించారు. సభ పూర్తయ్యే వరకు ప్రజలు సభ నుంచి వెళ్లకుండా కార్యకర్తలు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను అందించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటును ప్రతిష్ఠాత్మకంగా భావించి ప్రచారం చేయాలని సూచించారు. కార్పొరేటర్ నుంచి బూత్‌కమిటీల ప్రతినిధులంతా సమన్వయంతో వ్యవహరిస్తూ ఓటర్లను తరుచుగా కలుస్తూ ఉండాలన్నారు. ఈక్రమంలో ఖమ్మం అభివృద్ధికి సీఎం కేసీఆర్ అందించిన సహకారాన్ని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎవరైతే లబ్ధి పొందారో వారిని కలుసుకుని మద్దతు కోరాలన్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఖమ్మాన్ని సుందరీకరించిన తీరును అందరికీ అర్థమయ్యేలా చెపుతూనే బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత నాలుగేండ్ల క్రితం ఖమ్మానికి, ఇప్పుడున్న నగరానికి వ్యత్యాసం ఏమిటో తెలియజేయగలిగితే ఒక్క ఓటు కూడా వేరే పార్టీకి పడే అవకాశం ఉండదని వ్యాఖ్యానించారు. డివిజన్లలో పార్టీపై అభిమానం ఉండికూడా ఏదైనా కారణం చేత బయటికిరాని సానుభూతిపరులను, క్రియాశీల నాయకులను గుర్తించి పకడ్బందీగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పువ్వాడ అజయ్ గెలుపు ఎన్నడో ఖాయమైందని ఎన్నికలు పూర్తయ్యేంత వరకు కార్పొరేటర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాయమాటలతో కాంగ్రెస్ ముందుకు రాబోతున్నదని, దాని తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ అని, ప్రతిఒక్కరికీ మంచి భవిష్యత్ ఉంటుందన్న నిజాన్ని మదిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ పార్టీకోసం పనిచేయాలన్నారు. సభ విజయవంతానికి ఎవరికి వారు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. రఘునాథపాలెం మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఆర్‌జేసీ కృష్ణ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, పగడాల నాగరాజు, నాయకులు తోట రామారావు, జానీ, శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- ఇవే నాకు చివరి ఎన్నికలు.. నా విజయం తథ్యం
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా

పాల్వంచ, అక్టోబర్ 28: రాష్ట్రంలో ఓట్లు అడిగే అర్హత కేవలం బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని స్పష్టం చేశారు. పాత పాల్వంచలోని తన నివాసం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలకు ప్రజలు నీరాజనం పడుతున్నారని, ఎక్కడికి పోయినా ప్రజల నుంచి ఘన స్వాగతం లభిస్తోందని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించగా కేసీఆర్ నాయకత్వాన్ని పూర్తి స్థాయిలో ప్రజలు ఆదరిస్తున్నారని గుర్తుచేశారు. సీఎం చేసిన పథకాలతోపాటు తాను గెలిచిన తర్వాత నుంచి నియోజకవర్గంలో చేసిన రూ.350 కోట్లతో రెండు మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. తాను చివరిసారిగా ఈ ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో తాను గెలవడం వందశాతం ఖాయమని, రాబోయే ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కొంతమంది స్వార్థపు నాయకులు ఓట్ల కోసం ప్రజల్లోకి వస్తున్నారని, వారి మాయమాటలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని అన్నారు. భావితరాలకు బంగారుబాట వేయాలంటే అది బీఆర్ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. నవంబర్ 5న కొత్తగూడెంలో జరిగే సీఎం బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 5న సీఎం సభను సక్సెస్ చేయాలి

## బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ వద్దిరాజు



మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

పాల్వంచ, అక్టోబర్ 28: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో వచ్చే నెల 5న జరిగే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కోరారు. పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో శనివారం ఆయనతో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తన ప్రభుత్వం చేసిన, ఇక ముందు చేయనున్న అభివృద్ధి పనుల గురించి ఈ సభలో వివరిస్తారని అన్నారు. ఎన్నికల పరచారంలో భాగంగా జరిగే ఈ సభకు నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సుమారు రెండున్నర గంటల పాటు ఆయన చర్చించి పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని అన్నారు. ఇందుకు చురుగ్గా ఉండే వలంటీర్లను నియమించాలని, వాహనాలు సకాలంలో సభాస్థలికి చేరుకునేలా, ట్రాఫిక్ జామ్ చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, సర్దార్ పుటంపురుషోత్తంరావు, బత్తినీడి ఆది విష్ణుమూర్తి, నాయకులు కాసుల వెంకట్, కిలారి నాగేశ్వరరావు, జేవీఎస్ చౌదరి, బత్తుల వీరయ్య, కొత్వాల శ్రీనివాసరావు, మండే వీరహన్మంతరావు, ఎంఏ రజాక్, బీమా శ్రీధర్, రాంబాబు, బరపటి వాసు, రావి రాంబాబు, కంభంపాటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధి నా బాధ్యత

## ఎన్నికల ప్రచారంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు



ప్రచారం నిర్వహిస్తున్న తెల్లం వెంకట్రావు

పర్ణశాల, అక్టోబర్ 28 : వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భద్రాచలం ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే.. నియోజకవర్గ అభివృద్ధి పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ తనను ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ముచ్చటగా మూడోసారి కూడా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాశీనగరం, సున్నంబట్టి, జెడ్ వీరభద్రాపురం, రాయిగట్టు, మంగవాయిబాడవ, కే.వీరభద్రాపురం, శ్రీనగర్‌కాలనీ, బైరాగులపాడు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనగరంలో సుమారు 70 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యానారాయణమూర్తి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ , మండల కార్యదర్శి కణితి రాముడు, ఎంపీటీసీ మడకం రామారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి ఎన్నికల్లో గెలిపించండి

## బీఆర్ఎస్ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ



మాట్లాడుతున్న హరిప్రియనాయక్

టేకులపల్లి, అక్టోబర్ 28 : మరోసారి ఆశీర్వదించండి.. అసెంబ్లీ ఎన్నికల్లో విజయాన్ని కట్టబెట్టండి అని బీఆర్ఎస్ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కోరారు. శనివారం ఆమె మండల పరిధిలోని చింతోనిచెలక, చింతోనిచెలక తండా, మేలమడుగు, గంగారం, రోడ్డు గుంపు, లచ్చగూడెం, టేకులగుంపు, ఒడ్డుగూడెం, కిష్టారం, కొప్పురాయి, దారపాడు, ఇప్పలచెలక, రాజారాంతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడిచిన పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమించానని, మరో అవకాశం కల్పిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానన్నారు. దేశంలో పంటలకు 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన కరెంట్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలూనాయక్, నాయకులు రామానాయక్, కిషన్‌నాయక్, సత్యనారాయణ, చంద్రశేఖర్‌రావు, బాలాజీ, శ్రీనివాసరాజు, నీలమయ్య, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, రేణుక, జోగ లక్ష్మణ్, స్వప్న, మంగమ్మ, శాంతకుమారి, వెంకన్న, శంకరాచారి, రాజు, బసవయ్య, చిట్టిబాబు, పూల్‌సింగ్, శివకృష్ణ, రాజేందర్, రాజా, కృష్ణ, రవికుమార్, శంకర్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

# ప్రజాఆశీర్వాద సభాస్థలం పరిశీలన

ఇల్లెందు, అక్టోబర్ 28: బొజ్జాయిగూడెం నుంచి మోదుగులగూడెం వెళ్లే మార్గంలోని ఖాళీస్థలంలో వచ్చే నెల 1న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ జరుగనున్న సంగతి తెలిసిందే. సభాస్థలాన్ని శనివారం రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ ఇల్లెందు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై నిర్వాహకులకు సూచనలు సలహాలిచ్చారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616